# ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

తేది: 06.09.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మత్తు పదార్థాల వాడకాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరమని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు.

2. కులమతాలకు అతీతంగా జరుపుకునే బతుకమ్మ పండుగ మహిళా శక్తికి ప్రతీక అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు.

3. ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల పంపిణీ విజయవంతంగా జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

4. ట్రూ-అప్ పేరుతో ప్రజలపై 5వేల 420 కోట్ల రూపాయల విద్యుత్ భారం మోపుతున్నారని బీఆర్ఎస్ శాసన సభా పక్ష ఉపనేత హరీశ్ రావు విమర్శించారు.

---

గవర్నర్

మత్తు పదార్థాల నివారణకు ప్రజా భాగస్వామ్యం ఎంతో అవసరమని, ఇందులో మీడియా పాత్ర కీలకమని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. మెదక్ జిల్లాలో రామాయంపేట–సిద్దిపేట మధ్య 35 వేల జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. దేశంలోనే తొలిసారిగా జాతీయ రహదారి వెంట ఇలాంటి కార్యక్రమం చేపట్టడం సంతోషకరమన్నారు. మత్తు వ్యతిరేక చర్యల్లో తెలంగాణ పోలీసు శాఖకు దేశంలో మొదటి స్థానం లభించడం అభినందనీయమన్నారు. కేంద్ర హోంమంత్రి నిర్దేశించిన గడువుకంటే ముందే

తెలంగాణ సంపూర్ణ మత్తు రహిత రాష్ట్రంగా సర్టిఫికెట్ సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ రఘునందన్ రావు, కలెక్టర్ పాల్గొన్నారు.

పీటీసీ, మెదక్

కిషన్ రెడ్డి

బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ అంబర్‌పేటలో జరిగిన మహిళా సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 17వ తేదీ సాయంత్రం జరిగే వేడుకల్లో ప్రజలంతా పాల్గొనాలన్నారు. కులమతాలకు అతీతంగా ఆడే ఈ పండుగ మహిళా శక్తికి ప్రతీక అని కొనియాడారు. నిజాం , రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ వంటి వీరవనితలు బతుకమ్మను సాక్షిగా చేసుకుని పోరాడారని గుర్తుచేశారు. ద్రౌపది ముర్ము రాష్ట్రపతిగా , నిర్మలా సీతారామన్ ఆర్థిక మంత్రిగా సేవలందిస్తున్నారని, మహిళా సంఘాలకు కేంద్రం 20 లక్షల రూపాయల వరకు రుణాలు ఇప్పిస్తోందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ నుంచి పిల్లలను కాపాడుకోవాలని సూచించారు.

డెస్క్

తుమ్మల

ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల పంపిణీ విజయవంతంగా జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముందస్తు ప్రణాళిక , పిఏసీఎస్‌యార్డుల్లో ప్రత్యేక అధికారుల నియామకం, యాప్‌ల ద్వారా పర్యవేక్షణతో కొరత రాకుండా చూశామన్నారు. రాష్ట్ర యాప్ ద్వారా 33.39 లక్షల మంది రైతులు 128.18 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేశారు. కేంద్ర యాప్ ద్వారా 37.48 లక్షల మంది రైతులకు 104.99 లక్షల బస్తాల ఎరువులు అందాయి.

డెస్క్

కోమటిరెడ్డి

రహదారి భద్రతకు ప్రమాణాలు రూపొందించడమే కాదు , క్షేత్రస్థాయిలో సురక్షిత రహదారులు నిర్మించడమే లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో జరిగిన చింతన్ శివిర్–2026లో సురక్షిత రహదారుల రూపకల్పనపై జరిగే సెషన్‌కు ఆయన అధ్యక్షత వహించారు. బ్లాక్ స్పాట్లను గుర్తించడంతో ఆగకుండా శాశ్వత ఇంజినీరింగ్ పరిష్కారాలు చూపాలని, 2030 నాటికి రోడ్డు ప్రమాద మరణాలను 50 శాతం తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్రాలు కలిసి పనిచేయాలని సూచించారు.

డెస్క్

ఇందిరమ్మ టవర్స్

ఇందిరమ్మ టవర్స్‌ను ఏడాదిలోగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కేపీ వివేకానందతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. వేగంగా పూర్తి చేసే కాంట్రాక్టర్లకు ప్రోత్సాహకాలుంటాయని చెప్పారు. 5వేల 218 మంది అర్హుల నుంచి లక్కీ డ్రా ద్వారా 480 కుటుంబాలను ఎంపిక చేశామన్నారు.

డెస్క్

బీజేపీ ఎంపీ లక్ష్మణ్

కాంగ్రెస్ చేస్తున్న నిరసనలు ప్రజాస్వామ్య పరిరక్షణకు కాదని , ఒక కుటుంబ రాజకీయ వారసత్వాన్ని కాపాడేందుకేనని రాజ్యసభ సభ్యుడు , బీజేపీ నేత డా. కె. లక్ష్మణ్ విమర్శించారు. ఈవీఎంలను తొలగించి బ్యాలెట్ పేపర్లు తేవాలన్న ఖర్గే డిమాండ్ బూత్

క్యాప్చరింగ్ రోజులకు వెళ్లడమేనన్నారు. కర్ణాటక , తెలంగాణ, హిమాచల్, కేరళలో గెలిచినప్పుడు లేని అభ్యంతరం ఓడినప్పుడే ఎందుకని ప్రశ్నించారు.

డెస్క్

హరీశ్ రావు

ట్రూ-అప్ పేరుతో ప్రజలపై 5వేల 420 కోట్ల రూపాయల విద్యుత్ భారం మోపుతున్నారని బీఆర్ఎస్ శాసన సభా పక్ష ఉపనేత హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన , విద్యుత్ సంస్థలను అప్పుల్లోకి నెట్టిన ప్రభుత్వం ఆ భారాన్ని వినియోగదారులపై వేయడం సరికాదన్నారు. కరెంట్ కోతలు , బొగ్గు నిల్వల లోపం , నిర్వహణ వైఫల్యాలే సంక్షోభానికి కారణమని ఆరోపించారు.

డెస్క్

యువజన కాంగ్రెస్

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వైఖరిని నిరసిస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఆయన బీజేపీ, ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో పనిచేస్తూ దేశవ్యాప్తంగా సుమారు 14 కోట్ల ఓట్లను తొలగించారని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి ఆరోపించారు.

డెస్క్

**పాల్వాయి హరీష్ బాబు**

ఆసిఫాబాద్ జిల్లాలోని అగర్ గూడ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన కపాస్ క్రాంతి మిషన్ ద్వారా లబ్ధి పొందుతున్న రైతుల పత్తి పంటను సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

బైట్: పాల్వాయి హరీష్

పీటీసీ, ఆసిఫాబాద్

కవిత

ప్రతి సమస్యకు కమిటీలు , అప్లికేషన్లతో కాలయా పన తప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత్రుత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని , ఇది కాలం చెల్లిన సర్కార్ అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ..

బైట్ - కవిత

పీటీసీ, సిరిసిల్ల

చికిత

జపాన్‌లో జరిగిన ఆసియా క్రీడలు –2026లో ఆర్చరీలో రెండు స్వర్ణ పతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారిణి తానిపర్తి చికితకు హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ , స్పోర్ట్స్ అథారిటీ అధికారులు , తెలంగాణ ఒలింపిక్ సంఘం కార్యదర్శి మల్లారెడ్డి, ఆర్చరీ సంఘం ప్రతినిధులు చికితకు అభినందనలు తెలిపారు.

డెస్క్

హెచ్ఆర్సీ

తెలంగాణ మానవ హక్కుల కమిషన్ రెండు వేర్వేరు కేసుల్లో కీలకమైన ఆదేశాలు జారీచేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒక మహిళకు ఎడమ కంటికి బదులు కుడి కంటికి శస్త్రచికిత్స చేశారన్న వార్తా కథనంపై సుమోటోగా కేసు స్వీకరించింది. జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి నుంచి

సమగ్ర నివేదిక కోరింది. మరో కేసులో , నిమ్స్ అనస్థీషియాలజీ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ మంత శ్రీనివాస్‌కు 12 ఏళ్లుగా పెన్షన్ ప్రయోజనాలు చెల్లించకపోవడంపై కమిషన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మూడు వారాల్లో బకాయిలు చెల్లించాలని నిమ్స్ డైరెక్టర్‌కు సూచించింది.

డెస్క్

వాతావరణం

తెలంగాణలో వచ్చే ఏడు రోజుల పాటు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్ పరిసరాల్లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని , ఉదయం వేళల్లో పొగమంచు లేదా మసక వాతావరణం ఉండవచ్చని తెలిపింది.

పీఎన్

స్నాతకోత్సవం

డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 27వ స్నాతకోత్సవం రేపు ఉదయం జూబ్లీహిల్స్ క్యాంపస్‌లోని వెంకట్రామ్ ఆడిటోరియంలో జరగనుందని రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి తెలిపారు. గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శివ్ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరై పట్టాలు , బంగారు పతకాలు ప్రదానం చేస్తారు. న్యాక్ మాజీ డైరెక్టర్, యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఎస్. ప్రసాద్ స్నాతకోత్సవ ప్రసంగం చేస్తారు.

డెస్క్

భట్టి

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న 250 నుంచి 300 డిపెండెంట్ ఆర్డర్లను 15 రోజుల్లో అందజేయాలని ఆదేశించారు.

డెస్క్

పొన్నం ప్రభాకర్

ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చి వారి సమస్యలను తెలుసుకుని , అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే "పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన " కార్యక్రమం లక్ష్యమని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

సిద్ధిపేట, జిల్లా పీటీసీ

చర్యలు

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో అనుమతులు లేకుండా వైద్య సేవలు అందిస్తున్న వారిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. డీఎంహెచ్ వో డాక్టర్ బి. రవి రాథోడ్ గార్ల లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు , అనుమతి పత్రాలు , ఇతర వైద్య పరమైన పత్రాలను పరిశీలించారు

పీటీసీ, మహబూబాబాద్

పోషకాహారం

అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు , గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందేలా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.

పీ టీ సీ యాదాద్రి భువనగిరి

అడ్లూరి

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి యువత ఉజ్వల భవిష్యత్‌ను నిర్మించుకోవాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మారం మండలంలో నిర్వహించిన 'మిషన్ పరివర్తన' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

పీటీసీ,పెద్దపల్లి

ఎల్ నినో ప్రభావం

ఎల్ నినో కారణంగా నల్గోండ జిల్లాలో వాల్టా అనుమతి లేకుండా కొత్త బోర్లు తవ్వేందుకు వ్యక్తులకు, సంస్థలకు అనుమతి మంజూరు చేయవద్దని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. జిల్లా అంతటా ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

పీటీసీ, నల్లగొండ జిల్లా

ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్

రాష్ట్ర ప్రభుత్వం సబ్ ఇన్‌స్పెక్టర్ , పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాలకు సంబంధించి , వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అర్హులైన SC, ST, BC, మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందించేందుకు డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జనగామ జిల్లా అధికారి డాక్టర్ విక్రమ్ ఈరోజు ఒక ప్రకటనలో తెలిపారు.

పీటీసీ, జనగామ జిల్లా

మేళా

హైదరాబాద్ ఐమాక్స్ పక్కన ఉన్న హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో రేపటి నుంచి 18వ తేదీ వరకు సారస్ మేళా జరగనుంది. పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సెర్ప్ దీన్ని నిర్వహిస్తోంది. తెలంగాణతో పాటు 21 ఇతర రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల నుంచి గ్రామీణ మహిళలు, కళాకారులు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులతో 200కు పైగా స్టాళ్లు ఏర్పాటవుతున్నాయి.

డెస్క్

ఉత్తమ్

పాఠశాల, కళాశాల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు 9.60 కోట్ల రూపాయల వ్యయంతో మెగా కేంద్రీకృత కమ్యూనిటీ కిచెన్ – కాన్సెప్ట్ డిజైన్ చేశామని , దీనిద్వారా సూర్యపేట జిల్లాలోనీ 1వెయ్యి 029 ప్రభుత్వ పాఠశాలలు , జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇక్కడే అల్పాహారం , భోజనం తయారుచేసి పంపిణీ చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

పీటీసీ, సూర్యాపేట